# పరిచయం

ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధంలో అచ్చయిన
వలసపోయిన మందహాసం అనే కవితా ఖండిక ద్వారా తెలుగు
కవితాభిమానుల దృష్టిని ఆకర్షించిన వై. ముకుంద రామారావుగారు
ఈ దశాబ్దంలో గొంతు విప్పిన కొత్త కవి.

తాను దర్శించిన జీవితమే ఈయన కవిత్వానికి నేపథ్యం.
ఎదురైన అనుభవాలే రచనకు ప్రేరకాలు.  సైంటిస్టులా పరిశీలిస్తారు.
తాత్వికుడిలా ఆలోచిస్తారు.  భావుకుడిలా అనుభవిస్తారు. కవిలా
వ్యక్తీకరిస్తారు.

ఈయన కవిత్వంలో స్పష్టాస్పష్టత ఉంటుంది. పారదర్శకత్వం
ఉండదు. పదౌచిత్యం ఉంటుంది. పదాడంబరం ఉండదు. భావ
గాంభీర్యం ఉంటుంది. భాషా క్లిష్టత ఉండదు. పురోగమన శీలత
ఉంటుంది. సిద్ధాంత వలయం ఉండదు.  అనుభవం వైయక్తికమే.
దృక్పథం విశ్వజనీనం.

ఇది ఈయన తొలి కవితా సంకలనమేకాని తొలినాటి
కవితల సంకలనం కాదు.

– చేరా
(చేకూరి రామారావు)
మే 1995